ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 18.05.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నిజాయితీ, కరుణ, అంకితభావంతో ప్రజలకు సేవ చేయాల్సిన కీలకమైన బాధ్యత అధికారులపై వుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు.

2. యువత శక్తి, దేశ భవిష్యత్తుకు పునాది అని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

3. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "మేరా భారత్ - మేరా యోగదాన్" కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచందర్ రావు సూచించారు.

4. రాష్ట్రంలో డిమాండ్‌కు సరిపడా పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ లభ్యత ఉందని, ఎక్కడా కొరత లేదని తెలంగాణలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తెలియజేశాయి.

**గవర్నర్**

హైదరాబాద్ లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌లో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 44 మంది గ్రూప్-1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు ఈరోజు లోక్ భవన్ లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో సమావేశమయ్యారు. గవర్నర్ యువ అధికారులను అభినందించి, వారి భవిష్యత్ వృత్తి జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అధికారితో ఆప్యాయంగా మాట్లాడి, ప్రజా సేవ

పట్ల వారి నిబద్ధతను ప్రశంసించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... భవిష్యత్ పరిపాలనా నాయకులుగా, నిజాయితీ, కరుణ, అంకితభావంతో ప్రజలకు సేవ చేయాల్సిన కీలకమైన బాధ్యత వారిపై ఉందన్నారు. ప్రజా సేవ అనేది కేవలం అధికార పదవి మాత్రమే కాదని, అది సమాజం, దేశం పట్ల ఒక బాధ్యత అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని సూచించారు.

**డెస్క్**

**వాకిటి**

యువత శక్తి దేశ భవిష్యత్తుకు పునాది అని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యువజన, క్రీడా వారోత్సవాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. జుంబా, 5 కిలోమీటర్ల వాకథాన్, యోగా, మెడిటేషన్ కార్యక్రమాలలో.. మంత్రి వాకిటి శ్రీహరితో పాటు.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీ బాలాదేవి పాల్గొన్నారు.

**డెస్క్**

**అడ్లూరి లక్ష్మణ్**

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా, పెగడపల్లి మండలంలో నిర్మిస్తున్న నూతన రహదారి పనులను ఈరోజు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ...

బైట్ ... అడ్లూరి

పీటీసీ, జగిత్యాల

**కె. రామకృష్ణారావు:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాలలో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన, మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సెక్రటరీ సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు.

డెస్క్

**రాంచందర్ రావు**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ కార్యక్రమాలపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు కీలక ప్రసంగం చేశారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారం, కార్యకర్తల పాత్రపై ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఇంధన పొదుపు అవసరాన్ని నొక్కి చెప్పిన ఆయన, కార్‌పూలింగ్, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "మేరా భారత్ - మేరా యోగదాన్" కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పర్యావరణ

పరిరక్షణ అందరి బాధ్యత అని "ఒక చెట్టు - అమ్మ పేరు మీద" కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

డెస్క్

**హౌసింగ్ పిడి**

ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని హౌసింగ్ పిడి అశోక్ చక్రవర్తి అధికారులను ఆదేశించారు. ఈరోజు హైదరాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఏవో విజయలక్ష్మితో కలసి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ... ప్రజావాణి అర్జీలకు అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు మొత్తం 622 దరఖాస్తులు రాగా.. అందులో అత్యధికంగా హౌసింగ్ శాఖకే 520 అర్జీలు అందాయి. వీటితో పాటు పింఛన్లు 72, రెవెన్యూ 13, ఇతర శాఖలకు 17 దరఖాస్తులు వచ్చాయి.

HYD -PTC

**పెట్రోల్**

రాష్ట్రంలో ప్రస్తుత డిమాండ్‌కు సరిపడా పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ లభ్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడా ఈ ఉత్పత్తుల కొరత లేదని తెలంగాణలోని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తెలియజేశాయి. ప్రభుత్వ రంగ ఓఎంసీలు సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని, లాజిస్టిక్స్ ను క్రమబద్ధీకరించడానికి, డెలివరీలను మరింత వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని ఓఎంసీల రాష్ట్ర స్థాయి కో-ఆర్డినేటర్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈనెల మొదటి పక్షం రోజుల్లో, పెట్రోల్ సరఫరాలో 14.2 శాతం, డీజిల్ సరఫరాలో 15.7 శాతం వృద్ధిని ఓఎంసీలు నమోదు చేశాయని వెల్లడించారు. ప్రస్తుతం వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్‌లు కూడా తగ్గాయని, వినియోగదారులు ఆందోళనతో బుకింగ్‌లు చేయడం లేదని వివరించారు.

**పీఎస్**

**ఆహ్వానం**

ఈనెల 21 నుండి జూన్ 1 వరకు జరగనున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు హాజరు కావాల్సిందిగా.. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆహ్వానించారు. ఈరోజు హైదరాబాద్ లోని లోక్ భవన్ లో గవర్నర్ ను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. మంత్రి వెంట దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు ఉన్నారు.

**డెస్క్**

**వాతావరణం**

రానున్న మూడు రోజుల పాటు.. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఒక మోస్తారు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. అలాగే, రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.

**పీఎస్**

**వనపర్తి జిల్లా ... సౌండ్ బైట్**

విపత్తులు సంభవించిన సమయంలో ప్రజలు ఆందోళన, కంగారుకు గురవ్వకుండా అధికారుల సూచనలను పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఈరోజు నల్ల చెరువు-మినీ ట్యాంక్ బండ్ పై విపత్తుల ఎదుర్కొనే పద్ధతులను విధానాలను ప్రదర్శిస్తూ మాక్ డ్రిల్ల్ నిర్వహించారు.

బైట్ ... ఆదర్శ్ సురభి

పిటిసి, వనపర్తి

**మంచిర్యాల జిల్లా**

నకిలీ పత్తి విత్తనాలు విక్రయించినా, అక్రమ రవాణ చేసినా వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని మంచిర్యాల డీసీపీ భాస్కర్ తెలిపారు. ఈరోజు నకిలీ పత్తి విత్తనాల అమ్మే ముఠాను అరెస్ట్ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్... డీసీపీ భాస్కర్, మంచిర్యాల

పిటిసి, మంచిర్యాల